మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :02 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 06-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## స్థానిక సంస్థల ఎన్నికలు

## క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(గురువారం) కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే 300 పేజీల ఎన్డీఎస్‌ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐఐసీకి(%ు+××జ%) బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కి ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రతతో సహా.. పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ. 700కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. రూ. 23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది.

## అత్యంత విషమంగా ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్య పరిస్థితి..

హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. గుండెపోటు కారణంగా ఆయన అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. వైద్యులు ఆయన్ని అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స చేస్తున్నారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. కాసేపట్లో ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోంది' అని తెలిపారు.





## తెలంగాణ సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

న్యూఢిల్లీ, జూన్ 5: తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

National Human Rights Commission

GOVERNMENT OF TELANGANA

## త్వరలోనే బాలికా రక్షక టీం.. మంత్రి సీతక్క ప్రకటన



హైదరాబాద్, జూన్ 5: మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు.

## చిన్నస్వామి స్టేడియం విషాదం.

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియం దగ్గర చోటుచేసుకున్న విషాద ఘటనకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. పోలీసులు ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మొత్తం ఐదు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. నేరపూరిత హత్యలకు సంబంధించిన సెక్షన్ 105 కింద కూడా కేసు నమోదు అయింది. ఇక, ఈ కేసును క్రిమినల్ ఇన్‌వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ కు అప్పగించాలా లేదా అన్నదానిపై కేబినేట్ చర్చలు జరుపుతోంది. కేబినేట్ ఓకే అనుకుంటే కేసు సీఐడీ చేతికి వెళుతుంది. ఈ కేసుపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ జీ జగదీశ

2లో

## అమ్మ పేరుతో మొక్క నాటండి..



ఢిల్లీ: వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు(గురువారం) న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## కేసీఆర్ పిలుపు కోసం కవిత ఎదురుచూపులు

హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితఎపిసోడ్‌పై బీఆర్ఎస్ లో ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపు కోసం కవిత ఎదురుచూస్తున్నారు. ఆమె లేఖ లీక్వ్య వహారం జరిగి పది రోజులు దాటినా కేసీఆర్ ఇంతవరకు కవితను పిలిచి మాట్లాడలేదు.. సమయం కూడా ఇవ్వలేదు. పార్టీలో అంతర్గత అంశాలు, కేటీఆర్‌పై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో తండ్రి కేసీఆర్ కుమార్తెపై సీరియస్‌గా ఉన్నారు. మరోవైపు కవిత కార్యక్రమాలకు బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్ దూరంగా ఉన్నారు. జాగృతి ఆధ్వర్యంలోనే కవిత తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కేసీఆరే తన నాయకుడు అంటున్నప్పటికీ.. బీఆర్ఎస్ కార్యకర్తలు దూరంగా ఉంటున్నారు. కవిత లేఖ వ్యవహారం తర్వాత బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో పడింది. మరోవైపు మే 26న లండన్.. అటు



# సంపాదకీయం

మేడిగడ్డ వద్ద కాంగ్రెస్ వాళ్ళే బాంబులు పెట్టివుంటారేమో అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అక్టోబర్ 21, 2023 తేదీన మేడిగడ్డ కుంగడానికి బాంబులు పెట్టారే అనుకుందాం. అక్టోబర్ 21 నుండి కొత్త ప్రభుత్వం ప్రమాణం చేసే డిసెంబర్ 23 వరకు, అంటే రెండు నెలలకు పైగా అధికారంలో ఉన్నది కేసీఆరే కదా? మరి పోలీసులతో దర్యాప్తు చేయించి బాంబులు ఎవరు పెట్టారో ఎందుకు తేల్చలేదు? నిర్మాణంలో వైఫల్యాల వల్లనే మేడిగడ్డ కుంగిందని మౌనంగా గ్రహించి, ఆనాడు మీరే కదా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఆదేశాల ప్రకారం మూడు బ్యారేజీలలో నిలువ నీళ్లన్నీ ఖాళీ చేసింది? 21వ శతాబ్దపు శాస్త్ర సాంకేతిక యుగపు సమాజాన్ని ఎందుకు ఇంకా వంచిస్తారు? బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ ఐటీ పరిశ్రమలు పట్టణ శాఖామంత్రి. సుదీర్ఘకాలం అమెరికాలో అత్యాధునిక ఐటీ సాంకేతిక పరిశ్రమలో పనిచేశారు. అలాంటి కేటీఆర్ బ్యారేజీ పగుళ్లపై ఇలాంటి భాష మాట్లాడటం చూసి వారి అభిమానులే విస్తుపోతున్నారు!

ఎన్డీఎస్ఏ నివేదికను నిర్మాణ కంపెనీ ఎల్ అండ్ టీ తిరస్కరించడాన్ని కేటీఆర్ స్వాగతిస్తున్నారు. ఎల్ అండ్ టీ తిరస్కరించడంలోనూ, దాన్ని కేటీఆర్ స్వాగతించడంలోనూ పరస్పర ప్రయోజనం ఉన్నది. సరే, ఎల్ అండ్ టీ మేడిగడ్డ నిర్మాణంలో ఏ తప్పులూ చేయలేదనే అనుకుందాం. అలాంటప్పుడు నిర్మించిన నాలుగేండ్లకే మేడిగడ్డ ఐదు అడుగులు ఎందుకు కుంగింది? పునాది నుండి పై వరకు నిట్ట నిలువునా ఎందుకు చీలిపోయింది? అక్టోబర్ 21, 2023 తేదీన మేడిగడ్డ కుంగిపోయింది వాస్తవం కాదా? ఆ భౌతిక వాస్తవాన్ని కూడా ఎల్ అండ్ టీ తిరస్కరిస్తుందా? నిర్మాణమైన నాలుగేళ్లకే 25 వేల కోట్ల ప్రజాధనం ఎక్కడైనా ఇలా గంగలో కలిసిందా? ఇలా ఎందుకు జరిగిందని అత్యంత లోతుగా విశ్లేషించిన ఎన్డీఎస్ఏ నివేదికని హృదయపూర్వకంగా ఆహ్వానించి, నిపుణుల కమిటీ సూచనలను పాటించవలసింది పోయి, ఎల్ అండ్ టీ ఇలా రాజకీయాలను అనుసరించడం సరికాదు.అక్టోబర్ 21, 2023 తేదీన సాయంత్రం 6:15 %–% 6:30 గంటల మధ్య మేడిగడ్డలోని ఏడో బ్లాక్‌లోని పియర్లు భూమిలోకి కుంగిపోతూ భారీ శబ్దం వచ్చింది. కేటీఆర్ అన్నట్లు అది బాంబు శబ్దంలా ఎందుకు వినిపించిందో, బ్యారేజీ భూగర్భంలో ఆ సమయంలో ఏమి జరిగిందో పరిశీలిద్దాం. బ్యారేజీలోకి నీరు వచ్చి, నిలువ నీటి హెడ్ లెవెల్ పెరుగుతుంది. గేట్ల గుండా సూపర్ క్రిటికల్ ఫ్లోతో (15 మీటర్స్ పర్ సెకండ్ వేగంతో) దిగువకు నీళ్లు వదిలిపెడుతున్నారు. భారీ శక్తితో నీరు సాండ్ బెడ్‌పై పడి భారీ స్కవర్ (కోత) ఏర్పడింది. ఈ సాండ్ బెడ్ కోత పునాది కంటే లోతుకు వెళ్ళినప్పుడు, 16 టీఎంసీల పూర్తి నీటిమట్టం ఉన్నప్పుడు, మహా ప్రకృతి శక్తితో బ్యారేజ్ పునాది కింద ఉండే ఇసుక గుండా నీరు పైపింగ్ జరిగి, నీటితోపాటు ఇసుక అంతా కొట్టుకుపోయి, బ్యారేజ్ పునాది కింద ఒక పెద్ద రంధ్రం, ఒక భారీ ఖాళీ ప్రదేశం ఏర్పడుతుంది. మేడిగడ్డ బ్యారేజీ పునాది అడుగున ఉండే రాఫ్ట్ ఫౌండేషన్, పై భాగాలన్నీ క్రిందకు భూమిలోకి కుంగాయి. రాఫ్ట్ రెండు చెక్కలై, పియర్ కూడా రెండు చెక్కలైంది. ఈ క్రాక్ బ్రిడ్జి వరకు పాకింది. దానిపైన ఉండే అనేక టన్నుల భారీ బ్యారేజీ రోడ్డు బ్రిడ్జి, భయంకరమైన మహా శక్తితో స్టీల్ గేట్లపై ఒకేసారి తటాలున పడింది. ఆ సమయంలో అది బాంబు శబ్దంలా వినిపిస్తుంది. ఆశ్చర్యపోయేదేమీ లేదు.

కేటీఆర్ అన్నట్లు ఒక్క మేడిగడ్డ బ్యారేజీలోనే బాంబు పెట్టారే అనుకుందాం. మరి ఎన్డీఎస్ఏ మూడు బ్యారేజీల్లోనూ ప్రముఖ వైజ్ఞానిక సంస్థలతో భూ అంతర్గత, భూ సాంకేతిక పరీక్షలు చేయించాలని ఎందుకు నిర్ణయించింది? మూడు బ్యారేజీలలోనూ మేడిగడ్డ లాంటి ప్రమాదకర పరిస్థితులే ఉన్నాయన్నది వాస్తవం కాదా? ఎన్డీఎస్ఏ తొమ్మిది రకాల పరీక్షలు చేయాలని సిఫారసు చేసింది. సీపేజిని గుర్తించడానికి జియో టెక్నికల్ సర్వే చేయాలని పేర్కొంది. రెండు పియర్స్ మధ్య నీటి ప్రవాహం వెళ్లే బే ప్రాంతంలో త్రీడీ స్ట్రెస్ ఎనాలసిస్ చేయాలి. సీస్మిక్ పరీక్షలు చేయాలి. రాఫ్ట్ దిగువన పడిన గుంతలను అంచనా వేయడానికి జియో ఫిసికల్ పరీక్షలు చేయాలి. సీపేజి ఎక్కడి నుంచి వస్తుందో కనుక్కోవాలి. ఇన్ని పరీక్షలు అన్ని బ్యారేజీలలోనూ ఎందుకు చేయమందో కేటీఆర్ చెప్పాలి.బ్యారేజీ వైఫల్యానికి ఎన్డీఎస్ఏ ఆరు కారణాలను పేర్కొంది. వీటిలో ఐదు రకాల వైఫల్యాలతో మాకు సంబంధం లేదని ఎల్ అండ్ టీ అంటున్నది. ఎన్డీఎస్ఏ నివేదికను ఎల్ అండ్ టీ తిరస్కరించడాన్ని కేటీఆర్ సమర్థిస్తున్నారు. ఆరు వైఫల్యాలలో, ఐదు వైఫల్యాలకు కేసిఆర్ ప్రభుత్వమే దోషి అని ఎల్ అండ్ టీ అంటున్నట్టు. దీనికి కేటీఆర్ బదులేమి ఇస్తాడు? తక్కువ ఖర్చుతో పూర్తయ్యే తుమ్మిడిహెట్టి రాక్ బెడ్‌ను వదిలి కాళేశ్వరం మూడు బ్యారేజీల బలహీన ఇసుక బెడ్‌ను రీ ఇంజనీర్, రీ డిజైన్ చేయడమే ఈ విపత్తులకు ప్రధాన కారణం.

# కేసీఆర్ పిలుపు కోసం కవిత ఎదురుచూపులు

నుంచి అమెరికా వెళ్ళిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూకేలో పర్యటించి.. అమెరికా డల్లాస్‌లో జరిగిన బీఅర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొన్నారు. మరో నాలుగు రోజుల పాటు అమెరికాలోనే ఉండనున్నారు. ఈనెల 10న అమెరికా నుంచి కేటీఆర్ హైదరాబాద్ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేసీఆర్ 11న కాళేశ్వరం కమిషన్ విచారణకు వెళ్ళనున్నారు. దీంతో 10న హైదరాబాద్‌కు వచ్చేలా కేటీఆర్ ప్రణాలికలు చేసుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో హాట్ టాపిక్‌గా కవిత ఎపిసోడ్ కొనసాగుతోంది. కేటీఆర్ అమెరికాలో ఉండగా.. అన్నపై కవిత తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కవిత చేసిన కామెంట్స్‌పై కేటీఆర్ స్పందిస్తారా.. లేదా అనే దానిపై బీఆర్ఎస్‌లో చర్చ జరుగుతోంది.

# చిన్నస్వామి స్టేడియం విషాదం.

మాట్లాడుతూ.. 'నేను ఈ రోజు నుంచే ఈ కేసుపై పని చేయటం మొదలెట్టాను. 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాను. ఈ కేసుకు సంబంధించి ఆర్సీబీకి కానీ, కర్ణాటక క్రికెట్ బోర్డుకు కానీ, మేము ఎలాంటి విజ్ఞప్తులు చేయలేదు. వాళ్లే ఆర్సీబీ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బెంగళూరు టీమ్ కావటంతో ప్రభుత్వం కూడా టీమ్ ప్లేయర్లను సన్మానించాలని అనుకుంది' అని అన్నారు.ఇక, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ విషయానికి వస్తే.. ఈ సంస్థ ఈవెంట్ మేనేజ్‌మెంట్స్ చేస్తూ ఉంటుంది. ఆర్సీబీ విజయోత్సవ వేడుకలు కర్ణాటక క్రికెట్ బోర్డు, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలోనే జరిగాయి. విజయోత్సవ వేడుకల్ని సరైన విధంగా ఆర్గనైజ్ చేయకపోవటం వల్లే ప్రమాదం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా, తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు కర్ణాటక క్రికెట్ బోర్డు నిన్న ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి 5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆర్సీబీ ఫ్రాంచైజ్ కూడా ఒక్కో కుటుంబానికి 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని గురువారం ప్రకటించింది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్...



శేరిలింగంపల్లి, జూన్ 5, నమస్తే హైదరాబాద్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. "గాలి, నీరు, నిప్పు, ఆకాశం, భూమి అనే పంచభూతాలతో కూడిన ప్రకృతిని మనం బాధ్యతగా చూసుకోవాలి. ప్రకృతిలో ప్రతి జీవికి సమాన హక్కు ఉంది. కేవలం మనిషి మాత్రమే అనుకుంటే మిగిలిన జీవరాసులకు అన్యాయం



చేసినట్టవుతుంది. ఇది మనిషి మనుగడకే ప్రమాదకరం. ప్రకృతిని ప్రేమిస్తూ, పర్యావరణాన్ని రక్షిస్తూ ముందుకు సాగితే, అది మన భవిష్యత్ తరాలకు సహాయపడుతుంది'' అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, చిన్న చిన్న మార్పుతో కూడా మనం పర్యావరణానికి మేలు చేయగలమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అనంతరం అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, లత, రోజా, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్, సంఘు, దేవేందర్, అమన్, బాలరాజు సాగర్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, నర్సింహ గౌడ్, టోనీ, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్త దానం శిబిరం బ్యానర్ ఆవిష్కరించిన ప్రేమ కుమార్



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):బుధవారం సాయంత్రం అడ్వకేట్ వాసుదేవుడు మరియు మెగా అభిమానుల సమక్షంలో ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం విజయానికి సూచికగా జూన్ నెల 14వ తారీకున రమ్య గ్రౌండ్ నందు జరుగు రక్తదాన శిబిరం మరియు పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమ బ్యానర్ ని లికూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు అందే శ్రీరామ మూర్తి , దాసరి రంగారావు జనసేన నాయకులు, కలికినీడి ప్రసాద్ ,రవీంద్రనాథ్ ఠాగూర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు , అడబాల షణ్ముఖ, గడ్డం వీర,అశోక్,సుబ్బు,అనిత గాలి, యాళ శిరీష మరియు వాసుదేవుడు మిత్రబృందం పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో డీసీ ప్రశాంతి , కార్పొరేటర్ శ హమీద్ పటేల్,కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని, మొక్కలే జీవకోటికి ప్రాణాధారం అని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.రోజురోజుకు కాలుష్యం పెరుగుతున్న క్రమంలో చెట్లు నాటడమే ఇందుకు పరిష్కారం అన్నారు.అనంతరం కాలనీ వాసులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎస్ ఆర్ పి భరత్, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు నెలల్లో ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేయాలి



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు మూడు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచిం చారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొంది న సిరిసిల్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల లబ్ధిదారులు కలెక్టరేట్‌కు తరలివచ్చి కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిర మ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుం దని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘా ల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా రూ లక్ష రుణం అందిస్తామని తెలిపారు. త్వరగా ఇళ్లు మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీస ర్లతో ఫొటో తీయించి, అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో ప్రభు త్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.

# భూభారతితో రైతులకు సత్వర న్యాయం

## ఆర్డీవో ఆర్.వేణు మాధవరావు




**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 5)** భూభారతి చట్టంతో రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని సూర్యాపేట ఆర్డిఓ ఆర్. వేణు మాధవరావు అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు



పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు.భూ రికార్డుల్లో పేరు మార్చడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు.రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చని, తహసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు ఆర్డిఓ ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీనీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి 154 దరఖాస్తులను స్వీకరించినట్లు తహసిల్దార్ ఎం. హరి కిషోర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షాహిన్ బేగం ఆర్ఐ అల్లావుద్దీన్ ఎంపిఎస్ఓ సిహెచ్ రమేష్ సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు.గురువారం మాదాపూర్,హాఫీజ్ పెట్ డివిజన్ లలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,పూజిత గౌడ్,జలమండలి అధికారులతో కలిసి రూ.1 ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని



అన్నారు. అత్యవసరం ఉన్న చోట,నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల డీజీఎం అమీరుద్దీన్ నాయకులు కార్యకర్తలు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో అవసరమన్న - వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కూకట్‌పల్లి 121 డివిజన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో అవసరమన్న - వడ్డేపల్లి రాజేశ్వరరావు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు , అర్శనపల్లి సూర్యారావు , వడ్డేపల్లి రాజేశ్వరరావు , అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు పాల్గొన్నారు.

నాయకులు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై





అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ:

“ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి, పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగస్వాములవ్వాలి. భవిష్యత్ తరాల కోసం శుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరం” అని తెలిపారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు ఈరంటి సాయి కుమార్, కట్ట శంకర్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, వీరన్ కుమార్, ఫణీంద్ర శర్మ, సంతోష్ గుప్తా,వినయ్, మంజునాథ్, క్రాంతి కిరణ్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నాగారంలో ఎరువులు విత్తనాల దుకాణాల తనిఖీ




**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 5)** నాగారం మండల కేంద్రంలో గురువారం సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వుల మేరకు నాగారం మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ మరియు ఎస్సై ఎం ఐలయ్య సంయుక్తముగా నాగారం మండలములోని ఎరువులు విత్తనాల దుకానాలను తనికి చేసి , ఎరువులు,విత్తనాల స్టాక్ మరియు రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అమ్మాలని నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని , లైసెన్స్ రద్దు పరచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. బిటి3 విత్తనాలు ఎవరైనా గ్రామాలలోకి వచ్చి అమ్మిన రైతులు కొనుగోలు చేయరాదని , అట్టి బిటి3 విత్తనాలు అమ్మిన, కొనుగోలు చేసిన చట్ట రీత్యా కేసులు నమోదు చేస్తామని, ఎవరైనా అట్టి విత్తనాలు అమ్మితే సమాచారం తెలియజేయాలని సూచించారు. వారి వెంట రైటర్ శేఖర్ ఉన్నారు.

# అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి ఐదు లక్షలు విరాళంగా ఇచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.



**నమస్తే హైదరాబాద్ ( కూకట్పల్లి)** మూసాపేట్ శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహొూత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు, ఒగ్గడోలు గురువులు వేద మంత్రోచ్ఛారణలతో వడ్డేపల్లి రాజేశ్వరరావునీ ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారు వారిని (రాజేశ్వరరావు) వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆలయ అభివృద్ధిలో వారి సహకారం ఎల్లప్పుడూ కమిటీ సభ్యులకు ఉండాలని రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు, భక్తుల ఉత్సాహం, సభ్యుల సహకారంతో మహొూత్సవం విజయవంతంగా ముగిసింది



# జటాయు పార్కులో మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ జటాయు పార్క్ లో అటవీ శాఖ రేంజ్ అధికారి శరత్ చంద్ర రెడ్డి గారితో కలిసి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఈ కార్యక్రమం లో మనోహర్ రెడ్డి, వెంకట్, జంగయ్య యాదవ్, నర్సింహా రెడ్డి మరియు వాకింగ్ వారియర్స్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.




# ఆముదం పంటతో అధిక లాభాలు



**నమస్తే హైదరాబాద్ :** ఆముదం పంటతో అధిక లాభాలు పొడవచ్చునని ఆచార్య %చీ. +%. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.వ్యవసాయ పరిశోదనా స్థానం, రేకులగుంట మరియు ఐ సి ఏ ఆర్.- సహకారం తో బుధవారం నల్లచెరువు మండలం లో ఐ సి హెచ్ 5 రకం ఆముదం విత్తనాలు ను సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా వేరుశెనగా పంట వర్షదారం గా వేసి ప్రతి సంవత్సరం నష్టపోవడం జరుగుతున్నది కాబట్టి ఈ ఖరీఫ్ సీజన్లో వేరుశెనగ ప్రత్యన్యాయ పంటగా ఆముదం కొత్త రకం ఐనా ఐ సి హెచ్. 5 రకం వేయడం వలన ఎకరాకు 5 నుంచి 6 క్వి%శీ% టాల్లా దిగుబడి వస్తుందని,ఎకరాకు 15 వేలు లాభం వస్తుందని, రైతుకి లాభదయకంగా ఉంటుందిదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి %ణతీ%. విజయ శంకర్ బాబు తెలిపారు. అలాగే %ణ=%. మంజునాథ్ సీనియర్ శాస్త్రవేత ఐ సి ఏ ఆర్. లోలర్ హైదరాబాద్, %ణ=%. వెంకటేశ్వర్లు, ఏఆర్ఎస్ కదిరి వారు ఐ సి హెచ్-5 ఆముదం వంగడం గురించి అందులో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య%వా% గురించి తెలిపారు. తరువాత మెట్ట ప్రాంతాలలో ఈ పంట విశిష్టత గురించి %ణ=. =%. నజీరుద్దీన్ శాస్త్రవేత ఏఆర్ఎస్, రేకులగుంట వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ , సనా ఉల్లా , ఏవో భారతి, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

పెద్దపల్లిటౌన్, జూన్ 5 సమాజంలో ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయా లని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవ రణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తల్లి పేరిట మొక్క నాటాలని, తద్వారా ఉష్ణోగ్ర తను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలన్నారు.

# కార్మికుల శ్రమకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

## టియుసిఐ సహాయక కార్యదర్శి జి రామయ్య

**నమస్తే హైదరాబాద్ :** ఉద్యోగులకు, ఇతర అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య అన్నారు. టియుసిఐ ప్రథమ జిల్లా మహాసభలు నిన్న తోరూర్ లో ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మహాసభలలో ఆమోదించిన తీర్మానాలను నూతన కార్యవర్గాన్ని ఆయన నేడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మిక కుటుంబం



జీవించటానికి కనీస వేతనం 26,000 ఉండాలని అర్జున్ సేన్ సింగ్ నివేదిక ను మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. దాని ప్రకారం వేతనాలు నిర్ణయించి అమలు చేయమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల విధానాల మూలంగా రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర సరఫరా ధరలు ఇతర ఖర్చులు కార్మిక కుటుంబా లపై నేడు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల అమలు కోసం ఉద్యమాలను తీవ్రతరం చేయాలని అందుకు దశ వారి పోరాటాలకు సిద్ధం కావాలని రామయ్య పిలుపునిచ్చారు.



టియుసిఐనూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

19 మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కొత్తపల్లి రవి బిళ్ళ కంటి సూర్య%శీ% ఉపాధ్యక్షులుగా జక్కుల యాకయ్య పాడియా బికు , సహాయ కార్యదర్శులుగా కే సంపత్, అర్వపల్లి వెంకన్న కోశాధికారి పూజరి లచ్చయ్య కార్యవర్గ సభ్యులుగా చింత నవీన్, కోమిరే కృష్ణ, వేల్పుల మహేందర్, శ్రీరాం పుల్లయ్య పూనెం రవికుమార్, ల్యాదల్ల రాజు, కందాల యాకయ్య, బానోతు రామ్ లాల్తో పాటు మరో నాలుగు ఆప్షన్ కు కేటాయించడం జరిగిందన్నారు.

. టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నామని,

మహాసభలో పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు.

1).జులై 9న జరుగు దేశ వ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెను విజయవంతంగా విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించారు.

2)ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలి.

3)సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి.

4)కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలి.

5)పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలి.

6).కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

7) జూన్ 21 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా తదిత తీర్మానాలను పిలుపులను మహాసభ ఇవ్వటం జరిగింది..



# నేరవేరని ఆత్మీయ భరోసా

సొంత భూములు లేని రైతులు వ్యవసాయం చేయడానికి కౌలుకు తీసుకొని పంటలు వేస్తున్నా యేటేటా పెరుగుతున్న కౌలు ధరలు కృంగదీస్తున్నాయి. పొద్దంతా ఎవుసంతోనే కష్టపడుతున్నా కౌలు రైతుల జీవనం అగమ్యగోచరంగానే కొనసాగుతోంది. భూతల్లిని నమ్ముకొని బతుకుతున్న కౌలు రైతులకు యేటా పెరుగుతున్న కౌలు ధరలకు తోడుగా పంటలకు తెచ్చిన అప్పుల వడ్డీ భారంగానే మారుతోంది. గత ప్రభుత్వం రైతుబంధు ప్రయోజనం కేవలం పట్టాదారులకు మాత్రమే కల్పించింది. బ్యాంక్ రుణాలు కూడా పట్టాదారులకే ఇచ్చే అవకాశం ఉండడంతో కౌలు రైతులు పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులపైనే ఆధారపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని తీసుకవచ్చింది. రైతు భరోసాలో కౌలు రైతులకు సాయం అందిస్తామని క్షేత్ర స్థాయిలో సర్వే చేసినా కౌలు రైతులకు మాత్రం అందడంలేదు. కౌలు రైతులకు ఆత్మీయ భరోసా అగమ్యగోచరంగానే మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు 80 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రతీసారి వానాకాలం సీజన్‌లో రెండు పంటలకు కలిపి కౌలు ధరలు నిర్ణయించుకుంటారు. కొన్నిచోట్ల సీజన్ల వారీగా కౌలు ధరలు ఉన్నాయి. ప్రతియేటా కౌలు ధరలు పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కౌలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట రైతులతో పాటు కౌలుదారులకు కూడా సాయం అందించడానికి హామీ ఇచ్చినా ఇంకా అమల్లోకి రాలేదు. జిల్లాలో రైతులకు యేటా ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కౌలుదారులకు రూ.12వేల చొప్పున సాయం అందిస్తామని ప్రకటించారు. పట్టాదారు రైతులకు మాత్రమే యాసంగిలో భరోసా అందించారు. కౌలు రైతుల ఊసే ఎత్తలేదు. వరి సాగులో సన్నరకానికి బోనస్‌గా రూ.500 ఇవ్వడం కొంత రైతులకు ఊరటగా మారింది.

కౌలు ధరలతో అయోమయం..

జిల్లాలో కాళేశ్వరం జలాలు, 24 గంటల కరెంట్, మిడ్ మానేరు, అనంతారం ప్రాజెక్ట్‌లతో పాటు చెరువుల్లోకి ఎత్తిపోతలతో నీళ్లు నింపడం, సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్‌లో 2లక్షల 43వేల 773ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని ప్రాంతాలను బట్టి కూడా కౌలు ధరలు, ఒప్పందాలు మారుతున్నాయి. పత్తి ఒకే పంట వస్తుండడంతో ఒకే రేటు ఉండగా వరి, ఇతర పంటలకు సంబంధించి ఖరీఫ్, యాసంగి పంటకు కలిపి కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఎకరానికి నీటి వసతి తక్కువగా ఉంటే రూ.10వేల నుంచి రూ.12వేల వరకు, సమృద్ధిగా నీటి వసతి ఉంటే రూ.15 నుంచి రూ.18 వేల వరకు కౌలు ధర నడుస్తోంది. జిల్లాలో 255 గ్రామపంచాయతీలు, 171 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 5 లక్షల ఎకరాల వరకు సాగు భూములు ఉన్నా, సీజన్‌ను బట్టి 2 లక్షల పైచిలుకు ఎకరాల్లోనే సాగు జరుగుతుంది. జిల్లాలో ఒక ఎకరంలోపు సాగు భూములు ఉన్నవారు 79,354 మంది ఉన్నారు. వీరు తోటి రైతుల వద్ద మరో 2 నుంచి 5 ఎకరాల వరకు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరితో పాటు మరో 15 వేల మంది ఎలాంటి భూములు లేకపోవడంతో కౌలు భూములపైనే ఆధారపడుతున్నారు. కౌలు రైతులకు గత ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందలేదు. గతంలో జిల్లా వ్యాప్తంగా రుణ అర్హత కార్డులు ఇచ్చారు. ప్రస్తుతం కార్డులు దూరమయ్యాయి. పట్టాదారులకు గత ప్రభుత్వం రైతు బంధు, ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా పేరిట పెట్టుబడి సాయం అందిస్తున్న కౌలు ధరలు మాత్రం తగ్గడం లేదు.

ప్రకృతి వైపరీత్యాలతో నష్టం...

కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో వడ్డీ వ్యాపారుల వద్దనే అప్పులు తెచ్చి పంటలు సాగు చేసిన క్రమంలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో కౌలు తీసుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టం జరిగినప్పుడు కనీసం పరిహారం కూడా అందుకోలేని పరిస్థితుల్లో కౌలు రైతులు చితికిపోతున్నారు. కౌలు రైతులను కూడా ఆదుకోవాలని ప్రజాసంఘాలు ఆందోళనలు చేస్తున్నా ఫలితం లేకుండా ఉంది.

జిల్లాలో ఖరీఫ్ సాగు 2.43 లక్షల ఎకరాలు


రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సాగులో 2 లక్షల 43 వేల 773 ఎకరాల్లో వివిధ పంటలు వేయడానికి రైతులు సిద్ధమైనా ప్రధానంగా వరి, పత్తిసాగు ప్రధాన పంటలుగా సాగు చేస్తారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వరి లక్షా 84 వేల 860 ఎకరాలు, పత్తి 49,760 ఎకరాలు, పెసర 79 ఎకరాలు, కందులు 1,155 ఎకరాలు, మొక్కజొన్న 1,600 ఎకరాలు, జొన్నలు 14 ఎకరాలు, ఇతర పంటలు 6,304 ఎకరాల్లో సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనాలు వేశారు. ఇందుకోసం 56,568 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 1.84 లక్షల ఎకరాల వరి సాగు కోసం 56,568 క్వింటాళ్ల విత్తనాలు, అవసరం అవుతాయని అంచనాలు వేయగా, పెసర 4.08 క్వింటాళ్లు, మొక్కజొన్న 27.04 క్వింటాళ్లు, పత్తి 1,28,650 ప్యాకెట్లు, కందులు 122.5 క్వింటాళు అవసరం కానున్నాయి. ఇందుకు ఎరువులు 56,060 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. యూరియా 25,370 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3,460 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 22,390 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4,115 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 725 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు.

## ఏపిఈడబ్ల్యూఐడిసి చైర్మన్ ను మర్యాద పూర్వంకంగా కలిసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయల కోర్పొరేషన్ (ఏపిఈడబ్ల్యూఐడిసి) చైర్మన్ ఎస్. రాజశేఖర్ ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ ని ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. తమ కార్యాలయానికి విచ్చేసిన ఆయన ను రాజశేఖర్ ఘనంగా సత్కరించారు.

## వైసీపీ కి భారీ షాక్ ఇస్తున్న వైసీపీ ముఖ్య నేతలు



**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గంలో వైసీపీ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది. వైసీపీ ముఖ్య నేతలు వైసీపీ కి భారీ షాక్ ఇస్తున్నారు. వైసీపీ ముఖ్య నేతలు త్వరలో వైసీపీ ని వీడి టీడీపీ లో చేరబోతున్నారు. జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచులు భారీగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో దగదర్తి జెడ్పిటిసి తాళ్లూరి స్వరూపారాణి, ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, తాళ్లూరి రవి నాయుడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దగదర్తి మండలం నుండి 8 మంది ఎంపీటీసీ సభ్యులు, పలువురు గ్రామ సర్పంచులు సైకిల్ బాట పట్టనున్నట్లు సమాచారం.

## నేడుకమ్యూనిస్టు ఉద్యమాల ముద్దుబిడ్డ కామ్రేడ్ పాలస్ వర్ధంతి

**నమస్తే హైదరాబాద్ :** ,కమ్యూనిస్టు పోరాట ఉద్యమ ముద్దుబిడ్డ తుది శ్వాస వరకు నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం శ్రమించిన కార్మిక నేత కామ్రేడ్ సుదర్శ పాలస్ వర్ధంతి కార్యక్రమం ఈనెల 6 శుక్రవారం ఉదయం 10 గంటలకు కందుకూరు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు కాదని పోరాటాలు ఉద్యమాలు ద్వారానే సమాజంలో ఆర్థిక అంతరాలు తొలగుతాయని భావించి ఉద్యమ బాట పట్టిన ఉద్యమనేత పాలస్ అని అన్నారు అలాంటి కార్యక్రమానికి సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పేద వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నమస్తే హైదరాబాద్ :** ది. 05-06-2025న మోతె మండలం సర్వారం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటిన మోతే మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి. ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి మొక్కలు నాటి పర్యావరనాన్ని కాపాడాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో ప్రముఖ పరిశోధన శాస్త్రవేత్త పద్మావతి, ఏవో. అరుణ, ఎ.ఇ.ఓ. జాన్సీ రాణి, గ్రామ సెక్రెటరీ అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకన్న, సీనియర్ నాయకులు పురుషోత్తరావు మాజీ ఎంపిటిసి ఏలూరు వెంకటేశ్వరరావు, చుండూరు నరసింహ, గోదుల రమేష్, పాపయ్య, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## యోగా ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** ,దేశ ప్రధాని నరేంద్ర మోది , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యోగ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమం గురువారం జరిగింది. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్



**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో. బొడ్రాయి ప్రతిష్ఠ మరియు ముత్యాలమ్మ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ గ్రామం మీద,గ్రామ ప్రజల మీద ఎల్లప్పుడూ ముత్యాలమ్మ మరియు బొడ్రాయి దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,వీర్లపాలెం ప్రజల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనువాసు,మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు,పగిడి జీడయ్య, కొండలక్ష్మణ్ గౌడ్,గుంజ రామయ్య,కొడవత్ వాగ్య,గాదె ఆది నారాయణ రెడ్డి,పడిగ పాటి సీతారాం రెడ్డి, గుగులోతు వినోద్, బానోత్ బాలు,కొత్త పల్లి శ్రీను,గుగులోత్ వెంకటేశ్వర్లు,రామావత్ వేంకటేష్,మాలోతు రమేష్,ధనవత్ రాము,బంగారి, కోట శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో హుజూర్ నగర్ టు మట్టపల్లి రూట్లో వృతి రీత్యా ఆటోనడుపుకొని జీవనం సాగించే గొర్రె వీరబాబు కొన్ని రోజుల కింద మృతి చెందినాడు, తోటి ఆటో కార్మికుని కుటుంబానికి అండగా ఉంటామని చెబుతూ మా వంతు ఆర్థిక సహాయం గొర్రె వీరబాబు / భార్య వీర కుమారికి నగదు అందజేసిన హుజూర్ నగర్ టు మట్టపల్లి రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కార్మికులు మృతి చెందిన తోటి ఆటో యూనియన్ కార్మికునికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న ఆటో అన్నలు, ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ తిలక్ నగర్ 14 వార్డుకు చెందిన ఆటో కార్మికుడు గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. దాంతో రాజీవ్ గాంధీ మట్టపల్లి ఆటోయూనియన్ కార్మికులు తమవంతుగా 50,016 రూపాయలు మరియు 25 కేజీలు బియ్యం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా అందరితో కలుగలుపుగా ఉంటూ అనారోగ్యంతో గొర్రె వీరబాబు మరణించడం తీరని లోటు అని అన్నారు ఆటో యూనియన్ లో ఎవరికీ ఏమి జరిగినా గత సంవత్సరాల కాలంనుంచి చాలామంది ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించామనీ అదేవిధంగా వీరబాబు కుటుంబానికి కూడా ఆటో యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని తమవంతుగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని హుస్సేన్ అన్నారు,ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ కార్మికులు కమిటీ సభ్యులు రెడపంగు రాము, ఉపాధ్యక్షులు, మునగ సైదులు, కోశాధికారి,జక్కుల శీను ఆర్గనైజర్ సెక్రెటరీ, డి ఎస్ ఆర్ ట్రస్ట్ చేర్మన్ దగ్గుపాటి బాబురావు,ఆటో యూనియన్,సభ్యులు, కస్తాల రవి, పులిపాటి నాగరాజు,రాతికింది వెంకటరమణ,రాతికింది నరసింహారావు,డి అనిల్, ఐల ప్రేమ్,ఎస్ కే హుసేన్, ఎస్ కే హబీబ్,ఎస్ డి నిజాముద్దీన్,రాము, ఎస్ కే ఖాదర్,రాజేష్ పాస్టర్,ఐత గాని వీరబాబు,సోమగాని నరసింహ,వీరబాబు, కుటుంబ సభ్యులు,గొర్రె నరసింహారావు,నాగరాజు,జడ రామారావు, తదితరులు పాల్గొనడం జరిగింది,

## తెలంగాణ సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

న్యూఢిల్లీ, జూన్ 5: తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు.. ఈ జిల్లాల్లోనే వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో విచిత్రమైన వాతావరణం నెలకొంది. ఒకవైపు తీవ్రమైన ఎండలు.. మరోవైపు మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పగలు ఎండలు, ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.. ఇటీవల వర్షాలతో తగ్గిన ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి.. రుతుపవనాల మందగమనం, రోహిణి కార్తె ప్రభావంతో ఎండలు పెరిగాయి.. రుతుపవనాలు మందగించడంతో నాలుగు రోజులుగా ఎండలు పెరిగినట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. చాలాచోట్ల 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది.రోహిణి కార్తె ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగినట్లు అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం పలు జిల్లాల్లో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో క్రమముగా 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది.గురువారం విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో ఉక్కపోతతో పాటు గరిష్టంగా 40 నుంచి 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే అవకాశం ఉంది. బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది..నిన్న బుధవారం జంగమేశ్వరపురంలో 41 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కాగా.., నర్సాపూర్ 40.9, కావలి, నెల్లూరులో 39.6, తుని, గన్నవరంలో 39.4, నంద్యాలలో 39, వైఎస్ఆర్ కడపలో 38.2, తిరుపతిలో 38 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ వెదర్ రిపోర్ట్.. ఇదిలాఉంటే.. తెలంగాణలో సైతం ఎండలు పెరిగాయి.. నైరుతి రుతుపవనాలు మందకొడిగా సాగుతుండడముతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని హైదరాబాద్ వాతావరణకేంద్రం తెలిపింది.

## డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ను సన్మానించిన కాపు నేతలు



**నమస్తే హైదరాబాద్ :** సి ఎస్ పురం లో రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా కాపు నాయుడ్ల అధ్వర్యంలో ఎడ్ల పందాలు ఘనంగా ఈ కార్యక్రమానికి జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు పామూరు ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆమంచి స్వాములు, కదిరి ప్రకాష్ , ఆకుపాటి వెంకటేష్, కాపు సోదరులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆకుపాటి వెంకటేష్ ను ఆమంచి స్వాములు , కదిరి ప్రకాష్ గ్రామస్తులు మరియు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## చిలుకూరులో బిజెపి మండల కమిటీ ఎన్నిక




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం,చిలుకూరు మండలం, చిలుకూరి గ్రామంలో బిజెపి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, తెలిపారు. అధ్యక్షునిగా పారేపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సతీష్, భాగ్యరేఖతోపాటు మరో 15 మంది సభ్యులను కమిటీ లో నియమించారు. ఈ కమిటీ లో బీజేపీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం అన్నారిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మండవ నాగేశ్వరావు (నాగరాజు) గారి కుమార్తె ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి.

ఇట్టి కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ లు శ్రీను, ఆదినారాయణ, మరియు ముత్తయ్య, సైదులు, కృష్ణ, రవి, రాజు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణకు పునరంకితమౌదాం..

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** పతి ఒక్కరూ, బాధ్యతగా మొక్కలను పెంచి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక పామూరు రోడ్డు కూడలిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం., వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీనిర్వహించి, మానవహారంగా ఏర్పడి, మొక్కలు పెంచడంలో, పర్యావరణాన్ని కాపాడడంలో, తమ వంతు కృషి చేస్తామని ప్రతిన పూనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలగడం వల్లే చిన్న బిడ్డలకు సైతం క్యాన్సర్ మహమ్మారి సోకుతుందని, డ్రైనేజీల్లో చెత్త వేయడం, చెట్లను విచక్షణారహితంగా నరికి వేయడం, ప్లాస్టిక్ పార్టికల్స్ వ్యాప్తి వల్ల పర్యావరణానికి, మానవుల అనారోగ్యానికి ఇవి కారణభూతమైనాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు అన్నారు. హరిత కందుకూరు సాకారానికి అందరూ సహకరించాలన్నారు. రాష్ట్రంలో ఈరోజు కోటి మొక్కలు నాటుతుండడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ టి. శ్రీ పూజ మాట్లాడుతూ, తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తమ




పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించాలని, మొక్కలను పెంచడం అలవాటుగా చేయాలని అన్నారు, కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, అటవీ శాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తోబాటు తెదేపా పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రఫీ, చదలవాడ కొండయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి !



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత అధ్యక్షతన కాకర్లపాలెం అంగన్వాడీ సెంటర్ లో ఈసీసీ ఈ డే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకం ను తగ్గించాలని మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ సునీత, అంగన్వాడి కార్యకర్త అరుణ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవ కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** ,ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పలుకూరు గ్రామపంచాయతీ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఫారం పాండు పనుల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. బాబురావు నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమం ఉపాధి హామీ శ్రామికులు ఆధ్వర్యంలో జరిగింది. పర్యావరణంలో మొక్కల ప్రాముఖ్యతను అందరూ గుర్తించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటవలె నని తెలియజేయడం జరిగింది. కందుకూరు మండలం తో పాటు కందుకూరు క్లస్టర్ లోని మిగిలిన మండలాలలో ఈ విధముగా మొక్కలు నాటే కార్యక్రమము లో ఆయా మండలాల్లోని ఉపాధి హామీ సిబ్బంది ,ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తే అధిక దిగుబడులు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు అని భారత వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి. మానస, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త కిరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో రైతు వేదిక వద్ద వికసిత కృషి అభియాన్ ద్వారా భూసార పరీక్షలు నూతన వ్యవసాయ సాగు విధానంపై



రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. రైతులు రాపిడ్ మినీ సాయిల్ టెస్ట్ కిట్టు ద్వారా మట్టిని ఎప్పటికప్పుడు భూసార పరీక్షలను చేసుకోవాలని అన్నారు. రైతులు మండల వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడును సాధించాలని అన్నారు. పంట ఉత్పత్తి,నేల, ఆరోగ్యమును రైతులు మెరుగుపరుచుకోవాలని సూచించారు. రైతులు ప్రధానంగా రసాయనిక ఎరువుల వాడకంలో ఖర్చు తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, ఏ ఈ ఓ లు చంద్రశేఖర్, శిరీష, రైతులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం – ప్రకృతిని సంరక్షిద్దాం

**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల మండలం జానలదిన్నె గ్రామపంచాయతీలో నేరేడుచర్ల ఎమ్మార్వో చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి కాలుష్యాన్ని పారద్రోలి ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాలంటే మనమందరం ఈ పర్యావరణానికి హాని చేయకుండా కాపాడుకోవాలి. భూమిపై మరికొన్ని తరాలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, పోలీస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, నాయకులు రాపోలు నవీన్ కుమార్, తక్కెళ్ళ నాగార్జున, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపిన భాష్యం



నమస్తే హైదరాబాద్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పెదకూరపాడు నియోజకవర్గంలోని పరిస్థితుల గురించి వివరించారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్


## బొట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న దారపనేని



నమస్తే హైదరాబాద్ : పామూరు మండలం తిరగండ్లదిన్నె గ్రామానికి చెందిన బొట్ల కోటయ్య (తెల్లయ్య) కుమారుని వివాహ వేడుకలు తిరగండ్లదిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, గోపి, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజు, శివరామయ్య, బ్రహ్మయ్య, శివశంకర్ ,మేకల బాల గంగయ్య, బొట్ల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మట్లె రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు,నుచ్చుపొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, గోసుల సురేంద్రబాబు (చంటి) నిజాముద్దీన్, బొట్ల వారి కుటుంబ సభ్యులు, మల్లె బోయిన వారి కుటుంబ సభ్యులు ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ రాజకీయ నాయకులు

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం, నడిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ కూతురు వివాహానికి ముఖ్య అతిథులుగా ఆర్. కృష్ణయ్య బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ, గౌడ సంఘ నాయకులు లాయర్ కేఎల్ఎన్ ప్రసాద్, మరియు మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ నాయకులు బడేటి వెంకటేశ్వర్లు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించినారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం





నమస్తే హైదరాబాద్ : అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి కొండంత అండ సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం- పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 40 మందికి 30 లక్షల 18 వేల 619 రూపాయల విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.

నిరుపేద ప్రజలు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి పెట్టుకుంటే కొన్ని రోజుల్లోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ డబ్బులను తిరిగి చెక్కుల రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలను అన్ని రకాలుగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మండలం టిడిపి అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం,పెదకూరపాడు మండల అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్, క్రోసురు మండల అధ్యక్షులు భాషా,అమరావతి మండల అధ్యక్షులు మల్లాది విష్ణు,అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.


## కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప యాత్ర





నమస్తే హైదరాబాద్ : కృషి విజ్ఞాన్ కేంద్రం వారి ఆధ్వర్యంలో విక సిత్ కృషి సంకల్పయాత్ర పెదకూరపాడు గ్రామంలో నిర్వహించారు. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త అయిన డాక్టర్ పి వెంకటేశ్వర్లు ఆధునిక వ్యవసాయ పద్ధతులు గురించి, డ్రోన్ల యొక్క ఉపయోగం గురించి రైతులకు తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం, లాం ఫామ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. గంగాదేవి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ నామ్ పోర్టల్ వినియోగం, కిసాన్ సారధి టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఉ ద్యాన శాఖలో అమలవుతున్న పండ్లతోటలు పూల తోటలకు ఇచ్చే సబ్సిడీల వివరాలను ఉద్యానాధికారి శ్రీమతి యు. నిత్య తెలియజేశారు. పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న వివిధ పథకాలను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి. శ్రీదేవి తెలియజేశారు. వ్యవసాయ శాఖలో అమలవుతున్న పిఎం కిసాన్, మట్టి నమూనాల సేకరణ, 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ మొదలైన పథకాల గురించి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఐ. శాంతి తెలియజేశారు. జీవ శిలీంద్ర నాసిని అయిన ట్రైకోడెర్మా విరిడి ప్యాకెట్లను కృషి విజ్ఞాన కేంద్రం లాం ఫామ్ వారు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. జ్యోతి, పి. ధనలక్ష్మి, షేక్ హసన్ బాజీ పాల్గొన్నారు.

## పద్మావతి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు



నమస్తే హైదరాబాద్ : నిజాయితీహొ నిబద్ధత విలువలతో కూడిన మానవతా మూర్తి మునగోటి పద్మ వతి మృతిహొ కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు గురువారం పెద్దకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కామ్రేడ్ మునగోటి పద్మావతి సంస్కరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భైరా పట్నం రామకృష్ణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సాటి మనిషి కష్టాన్ని అంచనా వెసి మంచి ఆదర్శవంతమైన ఆలోచన చేస్తూ సాటి మనిషికి సహాయ దృక్పథం వైపు నడుస్తూ వామపక్ష భావజాలాన్ని నలుధిశల సాటేందుకు తనవంతు కృషి చేసిన పద్మావతిహొ భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే ఆమెకు నిజమైన నివాళు లు అర్పించిన వాళ్ళమవుతామని నాగేశ్వరరావు అన్నారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ భావజాలం అంటే సొంత ఇంటిలగ భావించే పద్మావతి కడవరకు కమ్యూనిస్టుగా కడతేరిన యోధురాలని ఘనంగా నివాళులర్పించారు అనారోగ్యం సైతం లెక్కచేయక కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఏకైక లక్ష్యంతో నిరంతరం తపించిపోయేదని అన్నారు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయుటంలో తన వంతు పాత్ర నిర్వహించిందని ఆ కోణంలోనే కుటుంబ యావత్తు మంచి ఆలోచన నడవడికతో ముందుకు సాగుతూ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు

# సినిమా



## హరిహర వీరమల్లు స్థాయిని ఎవరూ తగ్గించలేరు.!

పవన్ కళ్యాణ్ మొదటిసారి నటించిన పాన్ ఇండియా మూవీ 'హరి హర వీరమల్లు'. పైగా పవన్ చారిత్రక యోధుడిగా నటించిన తొలి చిత్రం. మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా కనిపిస్తున్నారు. అద్భుతమైన సెట్లు, గ్రాఫిక్స్ తో ఎక్కడా రాజీ పడకుండా మెగా సూర్య ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించింది. 2020 ద్వితీయార్థంలో మొదలై, 2022 జనవరిలో విడుదల కావాల్సిన ఈ సినిమా.. పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. వీరమల్లు ప్రకటించిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో అనే మూడు సినిమాలు వచ్చాయంటే.. ఈ చిత్రం ఎంత ఆలస్యమైందో అర్థం చేసుకోవచ్చు. ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణం ఈ చిత్రానిది. అసలే భారీ బడ్జెట్ పీరియాడిక్ ఫిల్మ్. దానికి తోడు షూటింగ్ ఆలస్యమైంది. దాంతో సహజంగానే బడ్జెట్ పెరిగిపోయింది.మామూలుగానే పవన్ కళ్యాణ్ సినిమాలు తెలుగునాట భారీ బిజినెస్ చేస్తుంటాయి. అలాంటిది ఆయన కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కిన చారిత్రాత్మక చిత్రమిది. మరి ఈ సినిమా, ఏ స్థాయి బిజినెస్ చేయాలి. దానిని దృష్టిలో పెట్టుకునే నిర్మాతలు గత చిత్రాలకు మించి అధిక ధరలు చెప్తున్నారు. పలువురు బయ్యర్లు ఈ భారీ సినిమా హక్కులను సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపుతూ.. నిర్మాతలతో చర్చలు కూడా జరుపుతున్నారు. ఒక రూపాయి అటో ఇటో తమ సినిమాకి పెట్టిన ఖర్చుకి తగ్గట్టుగా నిర్మాతలు సినిమా హక్కులను అమ్మేస్తారు. ఇది ప్రతి సినిమాకి జరిగే వ్యవహారమే. హరి హర వీరమల్లుకి బయ్యర్లు లేరు అనేది అవాస్తవం. చాలా మంది బయ్యర్లు సిద్ధంగా ఉన్నారు.. సరైన డీల్స్ కోసం నిర్మాతలు చర్చలు జరుపుతున్నారనేది వాస్తవం. కానీ, కొందరు మాత్రం వీరమల్లుకి బయ్యర్లు లేరంటూ పని గట్టుకొని ప్రచారం చేస్తున్నారు. కొన్ని చిత్రాలు తెలుగు సినిమా స్థాయిని పెంచేలా ఉంటాయి. బాహుబలి చిత్రం రెండు భాగాలకు కలిపి నాలుగైదేళ్లు పట్టింది. ఆ చిత్రం.. తెలుగు సినిమాని ఏ స్థాయికి తీసుకెళ్లిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హరి హర వీరమల్లు కూడా అలాంటి చిత్రమే. కొన్ని కారణాల వల్ల ఒక్క భాగానికే ఐదేళ్లు పట్టి ఉండొచ్చు. కానీ తెలుగులో అత్యంత అరుదుగా వచ్చే చారిత్రాత్మక చిత్రమిది. ఇలాంటి చిత్రాలను భుజానికెత్తుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వీరమల్లు లాంటి సినిమాలను ఆదరిస్తే.. తెలుగు సినిమా స్థాయి మరింత పెరుగుతుంది, ఇలాంటి గొప్ప సినిమాలు మరిన్ని వస్తాయి."బయ్యర్లు లేరు, బజ్ లేదు, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి, డబ్బులు వెనక్కి తిరిగి ఇచ్చారు" అంటూ.. 'హరి హర వీరమల్లు' స్థాయిని, పవన్ కళ్యాణ్ స్థాయిని తగ్గించి చూపే ప్రయత్నం చేస్తూ..



## ఈ పండ్లను రాత్రిపూట అస్సలు ముట్టుకోకండి..



సిట్రస్ పండ్లు.. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి మంచి యాంటీఆక్సిడెంట్ లా పనిచేస్తాయి. కానీ రాత్రి పడుకునే ముందు తింటే ఎసిడిటీ ఎక్కువయ్యే అవకాశం ఉంది. కడుపులో మంటగా అనిపించవచ్చు. అందుకే వీటిని నిద్రపోయే ముందు తినకూడదు.పుచ్చకాయలో నీరు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కానీ రాత్రి సమయంలో తింటే నిద్రకు ఇబ్బంది కలగవచ్చు. మూత్రం ఎక్కువగా వస్తుంది కాబట్టి నిద్రలో లేవాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు.అరటి పండులో కార్బోహైడ్రేట్లు, సహజమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. కానీ రాత్రివేళ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల నిద్ర పట్టకపోవచ్చు. శరీరం ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలంటే.. అరటి పండు వంటివి దూరంగా ఉంచడం మంచిది.చెర్రీలలో మెలటోనిన్ ఉండటం వల్ల నిద్రకు సహాయం చేస్తాయని అనుకుంటారు. కానీ వాటిలో ఉండే చక్కెరలు కొన్నిసార్లు అరుగుదలకు సమస్యలు కలిగించవచ్చు. కడుపులో ఇబ్బంది కలగవచ్చు. అందుకే చెర్రీలను రాత్రివేళల్లో తక్కువగా తినడం మంచిది.పైనాపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండటం సహజమే. కానీ ఇది కొంతమందిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు కారణం కావచ్చు. రాత్రి పడుకునే ముందు తింటే ఇది కడుపులో ఇబ్బందిని కలిగించే అవకాశం ఉంది. అలాంటి సమయంలో దీన్ని తినకపోవడం మంచిది.ద్రాక్ష పండ్లలో సహజంగా షుగర్ ఉంటుంది. ఇవి శరీరానికి కొద్దిగా శక్తిని ఇస్తాయి. అయితే నిద్రకు ముందు వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవచ్చు. దీని వల్ల నిద్ర సరిగ్గా పట్టదు.వేసవిలో అందరూ ఇష్టపడే మామిడి పండ్లలో షుగర్ స్థాయి ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఈ పండ్లను ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వేడి పెరగడం, షుగర్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చు. ఆరోగ్యంగా జీవించాలంటే సరైన సమయంలో సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. రాత్రి వేళల్లో తేలికగా.. త్వరగా అరిగే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. పైన చెప్పిన పండ్లను ఎక్కువగా లేదా తక్కువగా తినాలన్నా.. రాత్రి పడుకునే ముందు కాకుండా కొంచెం ముందుగానే తినడం మంచిది.

## బాబోయ్ బంగారం కాదు.. వామ్మో వెండి



సిల్వర్ మాంచి స్వింగ్‌లో ఉంది. బంగారంలా లక్ష దాటితేనే గుర్తిస్తారనంటే%్ా% నేను తగ్గనంటూ గతకొన్ని రోజులుగా ఉరుకులు పరుగులు పెడుతూ.. ఎట్టకేలకు మొన్నే లక్ష క్రాస్ చేసి ఇవాళ ఆల్ టైమ్ హైకి చేరింది. కమొడిటీ మార్కెట్‌లో ఈ ఒక్కరోజే కిలో వెండి ధర ఏకంగా 3,016 రూపాయలు పెరిగి లక్షా 14వేలకు చేరింది. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చిత వాతావరణంతో పాటు ట్రేడర్లు బెట్టింగ్ వేయటం ధరల పెరుగుదలకు కారణమంటున్నారు నిపుణులు. అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఆందోళనలు, నెమ్మదించిన సేవా రంగం వంటి కారణాలు కూడా సిల్వర్‌ను పరుగులు పెట్టిస్తున్నాయంటున్నారు. ఇటు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించి డాలర్ బలహీనపడితే%్ా% వెండి కిలో ధర మరింత పెరిగే ఛాన్స్ ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఇక గతేడాదితో పోల్చితే ప్రస్తుతం వెండి ధరలు 25 శాతం పెరిగాయి. ఈ ఏడాది చివరి నాటికి కేజీ వెండి ధర లక్షా 25వేలు దాటొచ్చంటున్నారు నిపుణులు. ఇక ప్రస్తుతం సమయంలో వెండి భవిష్యత్తు కోసం ఉత్తమ పెట్టుబడి ఎంపిక కాదంటున్నారు. స్టాక్ మార్కెట్లో ధరల పతనం సమయంలో మాత్రమే వెండి ధరలు పెరిగినట్లు చరిత్ర చెబుతోందంటున్నారు. మొత్తంగా వెండి పుంజుకున్నప్పటికీ బంగారం మాత్రం అక్కడే ఉండిపోయింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఆమధ్య లక్ష దాటినా తిరిగి 96వేల దగ్గర స్థిరపడింది.

## బెంగళూరు తొక్కిసలాట ఘటనలో షాకింగ్ ట్విస్ట్..




బెంగళూరు, జూన్ 5: ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న ఆనందం ఆర్సీబీకి ఏమాత్రం లేకుండా పోయింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ప్రస్తుతం పీకల్లోతు వివాదంలో చిక్కుకుంది. ఆర్సీబీ టైటిల్ సాధించిన తర్వాత బుధవారం (జూన్ 4) బెంగళూరులో జరిగిన విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఏకంగా 11 మంది అమాయకులు మృత్యువాత పడ్డారు. 50కిపైగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటన నేడు మరో కీలక మలుపు తిరిగింది. బెంగళూరు పోలీసులు.. రాష్ట్ర క్రికెట్ సంస్థ %=జదీ, ఖూజాూ%పై సుమోటో కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై కర్ణాటక రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ ఏజీని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ అసోసియేన్‌లపై బీఎన్ఎస్‌లోని 5 సెక్షన్ల కింద కర్ణాటక పోలీసులు కేసు బుక్ చేశారు. దీన్ని సుమోటోగా స్వీకరించిన పోలీసులు.. ఈ మేరకు ఆర్సీబీ, కేఎస్‌సీఏలపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం నియమించిన జిల్లా మేజిస్ట్రేట్ జి జగదీశ.. %ఖూజాూ, =జదీ% ఫ్రాంచైజీలకు నేడు (జూన్ 5) నోటీసులు పంపనున్నారు. విచారణ జరిపి నివేదికను 15 రోజుల్లోగా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌లు విశ్లేషిస్తామని, ఇందులో భాగంగా మరణించిన, గాయపడిన వారి కుటుంబాల వాంగ్మూలాలను సేకరిస్తామని జిల్లా మేజిస్ట్రేట్ జగదీశ చెప్పారు. జూన్ 13న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సాధారణ ప్రజలు కూడా తమ వాంగ్మూలాలు ఇవ్వవచ్చని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. ఆర్‌సీబీ %×ూా% విజయోత్సవ వేడుకల సందర్భంగా మోహరించిన పోలీసుల జాబితాను సైతం తయారు చేసి, వారి వాంగ్మూలాలు కోరతామని ఆయన తెలిపారు.

ఆర్సీబీ జట్టును బెంగళూరు తీసుకురావాలని మేం కోరలేదు.. కర్ణాటక హోంమంత్రి మరోవైపు విజయోత్సవాలకు ఆటగాళ్లను బెంగళూరుకు తీసుకురావాలని కోరింది రాష్ట్ర ప్రభుత్వం కాదని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర అన్నారు. ఈ విషయంలో మేము రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకిగానీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు ఎటువంటి అభ్యర్థన చేయలేదన్నారు. వారే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారని మంత్రి పరమేశ్వర తెలిపారు. వేడుకల కోసం %=జదీ% జట్టును %ఖూజాూ% బెంగళూరుకు తీసుకువచ్చినట్లు ఆ రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర మీడియాకు తెలిపారు. ఈ కేసును సమగ్ర దర్యాప్తు కోసం %జ×ణ%కి అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..